జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 1 | మార్చి | 2024 పేజీలు: 6

## రివర్ ఆస్పత్రి ఎదుట ఎంసిపిఐయు రాష్ట్ర నాయకుడి
# ఆత్మహత్యాయత్నం
2



## నేటి నుంచి
# ధరణి వేగవంతం

**మార్చి 1 నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్**


**పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ప్రతి తహసిల్దార్ కార్యాలయానికి మూడు ప్రత్యేక బృందాలు**

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం దరణిపై ప్రత్యేక దృష్టి పెట్టినందున అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మండల తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ చాంబరు నందు తాసిల్దార్లతో ఏర్పాటు చేసిన ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.జిల్లాలో పెండింగ్ లో ధరణి దరఖాస్తులు పరిశీలన దిశగా అన్ని తహశీల్దార్ల కార్యాలయాల వద్ద మార్చి నెల 1 నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. అన్ని తహసిల్ కార్యాల యాల్లో 3 బృందాలను ఏర్పాటు చేస్తాని పేర్కొన్నారు.ధరణి పరిశీలనలో భాగంగా రెవెన్యూ బృందాలతో పాటు ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణి మాడ్యూల్స్ అధికారుల వారీగా బదలాయింపు 1.తహసీల్దార్ స్థాయి అసైన్డ్ భూములు, వారసత్వం కోసం దరఖాస్తులు,నిర్దిష్ట భూమి విషయాలపై పిర్యాదు దరఖాస్తులు,ఖాతా ..మిగతా 2లో



## లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల
# కళ్యాణోత్సవం

**జాతర ఉత్సవాలు ముగింపు**

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత వారం రోజులుగా భక్తి పర్వశాలతో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల పండుగ చంద్రపట్నం దేవత మూర్తుల కళ్యాణం అనంతరం జాతర పండుగ సంబరాలు ముగిసినట్లు దేవల కమిటీ తెలియజేశారు. . జాతర ప్రారంభం నుండి మొదలుకొని జాతర ముగింపు వరకు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల విగ్రహాల ఊరేగింపు చీదెళ్ల గ్రామంలో గత ఉమ్మడి గ్రామాలైన, తంగేళ్లగూడెం, చెట్లముకుందాపురం, రామన్నగూడెం పురవీధులలో ఊరేగింపు నిర్వహించటంతో పాటు, వందల సంఖ్యలో ప్రభ బండ్లను ట్రాక్టర్ల ద్వారా దేవాలయం గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులకు ఆలయ అర్చకులు వారణాసి భాస్కర్ శర్మ, బాధరబోయిన గోపయ్య పూజలు నిర్వహించారు. ఆరు రోజులపాటు నిర్వహించిన జాతరలో, దేవాలయకమిటీ వారు. రెండు తెలుగు రాష్ట్రాల ..మిగతా 2లో



## రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడిన
# కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని భరోసా**

**గాయాలైన వారికి మంచి వైద్యం అందిస్తామన్న ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

మునగాల ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): మోతె మండల కేంద్రంలో బుధవారం రోజున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మునగాల మండలంలోని రామసముద్రం, రేపాల గ్రామాలకు చెందిన మరణించిన, గాయాలైన కుటుంబాలను పరామర్శించిన కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంఘటన నన్ను బాగా కలచి వేసిందని ఇలాంటి ..మిగతా 2లో



# నేటి నుంచి ధరణి వేగవంతం

**మొదటి పేజీ తరువాయి...**

విలీనం కోసం దరఖాస్తులు తహసీల్దార్ పరిష్కరిస్తారు.

2,ఆర్డిఓ స్థాయిలో పాస్ బుక్ లేకుండా నాలా కోసం దరఖాస్తులు,కోర్టు కేసులు,పాస్ బుక్ డేటా మార్పు చేర్పులు,ఆర్.డి.ఓ స్థాయిలో పరిష్కరించ బడుతాయని అదేవిదంగా మూడవ స్థాయిలో మాడ్యూలు కోసం తుది అధికారం కలెక్టర్ కు ఉంటుందని తెలిపారు.ఏ అధికారి ద్వారా దరఖాస్తులు తిరస్కరణ జరిగితే సబందిత దరఖాస్తు దారునికి తిరస్కరణకు గల కారణాలు తెలియచేయలసి ఉంటుందని అన్నారు.పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తహశీల్దార్ల ద్వారా మాడ్యూల్ లేదా గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన బృందాలకు అందచేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను ఆయా తహసిల్ కార్యాలయాల పరిధిలో పనిచేస్తున్న అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టికి సారించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో అన్ని మండలాల తహశీల్దార్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారిణి

**తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి ఆపిన కోదాడ ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని తిలక్ నగర్ లో 13 సంవత్సరాల బాలికకు 15 సంవత్సరాల బాలుడికి వివాహ ప్రయత్నం జరుగుతుండగా సమాచారం అందుకున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కళ వివాహాన్ని అడ్డుకుని నిలిపివేశారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వివాహం జరగకుండా చేశారు ఇద్దరికీ మైనార్టీ తిరిగే వరకు వివాహం చేయవద్దని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. కాగా సూపర్వైజర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని అంగీకరించారు. దీంతో సుఖాంతంగా కథ ముగిసింది



# లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణోత్సవం

**మొదటి పేజీ తరువాయి...**



స్థాయిలో కబడ్డీ క్రీడలు ఘనంగా నిర్వహించారు. రాత్రి సమయాలలో ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్స్ ఆట పాట, నటరాజ నృత్యాలు, జబర్దస్త్ లాంటి వినోద కార్యక్రమాలు నిర్వహించారు. కాగా గ్రామానికి చెందిన నలబోలు లక్ష్మారెడ్డి వారి కుమారులు చంద్రారెడ్డి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, మెడిసినమెట్ల శ్రీను -వెంకటమ్మ గణేష్ కాన్వేసింగ్ సెంటర్ పొనుగోడు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. గురువారం అమ్మవారి కళ్యాణం చంద్రపట్నం తో జాతర ముగిసింది, అనంతరం దేవాలయ పునర్మాణానికి సహకరించిన దాతలకు సన్మానం నిర్వహించారు.సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ జాతరకు గ్రామంలోని ప్రజలు రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా పండుగ ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి వారి ధర్మపత్ని, మాజీ సర్పంచ్ పరేడ్డి సీతారాంరెడ్డి వారి ధర్మపత్ని, పిఏ సిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి వారి ధర్మపత్ని, ఎంపీటీసీ జూల కంటి వెంకట్ రెడ్డి వారి ధర్మపత్ని,జాల సైదులు, దేవలయకమిటీ వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, గొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, కీర్తి వెంకట్రావు, బొల్లం వెంకటయ్య, రవీందర్ రెడ్డి, గోపయ్య, బిజీగ గోపి, సురభి సైదులు,పందుల నాగరాజు, అంజయ్య, చాందు, వెంకటేశు ,బ్రహ్మచారి ,ప్రభాకర్ రెడ్డి, నాగయ్య, నాగరాజు, కీర్తి యలమంచయ్య, శ్రీనివాస్ రెడ్డి, వరికల్లు శ్రీను,ప్రవీణ్, సోమయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, సంతోష్ గౌడ్, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, నగేష్, నాగలింగం, ఉపేందర్, మడ్డి అంజిబాబు, వెంకట్రాజు, సైదిరెడ్డి, రాంబాబు, కోటేష్, వెంకట్ రాములు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రివర్ ఆస్పత్రి ఎదుట ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకుడి ఆత్మహత్యాయత్నం

**రోగికి అండగా నిలబడినందుకు ఆస్పత్రి యాజమాన్యం, అడ్వకేట్ బెదిరిస్తున్నాడంటూ ఆరోపణ యాజమాన్యం నుండి ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన వస్కుల మట్టయ్య**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి) :మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురంలోని రివర్ ఆస్పత్రి యాజమాన్యం, లీగల్ అడ్వైజర్‌గా ఉన్న అడ్వకేట్ బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ సిపిఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య గురువారం ఆస్పత్రి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై బాధితుడి పక్షాన ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయగా ఢిల్లీ నుంచి ఆస్పత్రి లీగల్ అడ్వైజర్ గా పేర్కొన్న అడ్వకెట్ డివి రావు గురువారం మధ్యాహ్నం ఫోన్ చేసి యాజమాన్యానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో నువ్వు మిర్యాలగూడలో తిరగలేవని, నీపై కేసులు పెడతామంటూ బెదిరించడంతో పాటు, నానా దుర్భాషలాడడంతో మనస్థాపా నికి గురై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆసుపత్రి ముందు ఆత్మహత్య చేసుకున్నందుకు ప్రయత్నించానని మట్టయ్య తెలిపారు. ఆసుపత్రి ముందు బైఠాయించి నిరసన తెలిపి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారని ఆ తర్వాత పోలీసులు తమను అక్కడికి తీసుకెళ్లారని తెలిపారు. అనంతరం స్థానిక గణేష్ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అనే బాధితుడుకు జరిగిన అన్యాయంపై ఇటీవల వైద్య ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం తనకు కాల్ వచ్చిందని ఢిల్లీ నుంచి డాక్టర్.డివి రావు అడ్వోకెట్ గా మాట్లాడుతున్నానని చెప్పి, నీకు లీగల్ నోటీసు పంపించానని వెంటనే వెళ్లి రివర్ ఆస్పత్రి యాజమాన్యానికి క్షమాపణ చెప్పాలని లేకపోతే మిర్యాలగూడలో తిరగనివ్వనని బెదిరించినట్టు పేర్కొన్నారు. నాకెందుకు లీగల్ నోటీస్ పంపిస్తారు. నేనేమి తప్పు చేశానని అడిగాగా ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా దూషించినట్లు తెలిపారు. ఎస్సీలపై గతంలో దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మనస్థాపానికి గురై వారి దౌర్జన్యానికి పలికావటం కన్నా నేనే చనిపోతే బాగుంటుందని భావించి ఆసుపత్రి ముందు ఆత్మహత్యానికి పాల్పడినట్లు తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యం రవీందర్రెడ్డి, వీరారెడ్డి సైదిరెడ్డి, న్యాయవాది డివి రావు డాక్టర్ సంపత్ కుమార్ లతో తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వారి నుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా తనను వేధిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాశీ, భరత్, కిరణ్, అనిల్, వినయ్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి...**

సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించామని బాధ్యత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని వారిని ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని గాయాలతో వైద్యం తీసుకుంటున్న క్షతగాత్రులకు ప్రభుత్వం తరపున మేలైన వైద్యం అందిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి జెడ్పిటిసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొలిశెట్టి



బుచ్చి పాపయ్య, రేపాల ఎంపీటీసీ మోహన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డీ.ఈపై కేసు నమోదు చేయాలని

# జర్నలిస్టుల డిమాండ్

**నాగరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**
**48 గంటల్లో న్యాయం చేయకపోతే ఉద్యమం ఉద్ధృతం**
**"చెరువు"పై సమగ్ర దర్యాప్తు చేయాలి**



నాగారం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి: విలేఖర్లను దూషించి , దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ శాఖ డీ.ఈ పిచ్చయ్య పై తక్షణమే కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మీడియాపై దాడులకు నిరసనగా గురువారం నాగారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ నాగారం మండలంలో జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్ధమాన్ కోట గ్రామంలోని పెద్దిన్ చెరువు పరిశీలన సందర్భంగా ఇరిగేషన్ డీ. ఈ పిచ్చయ్య వ్యవహరించిన తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు. విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టరుకు వత్తాసు పలుకుతూ విలేఖర్లను కించపరచడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేట్ గా తమకు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణలో నిర్దిష్ట బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. నిస్వార్థంతో అహర్నిశలూ సమాజంలో బాధితుల పక్షాన నిలిచే తమపైనే దాడులు జరుగుతుంటే సామాన్యుడికి రక్షణ ఏదని ప్రశ్నించారు. ఏది వాస్తవ వార్త....!? ఏది సమాజ హితం ....!? అనే అంశాలపై తమకు పూర్తి అవగాహన ఉందని , దానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే అధికారులే విలేకర్ల పై దాడులను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేయడం హేయమన్నారు. ఇదే అలుసుగా అసాంఘిక శక్తులు ప్రజా ఆస్తులు, ప్రాణాలతో చెలగాటమాడే ప్రమాదం ఉందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిన్నటి రోజున డీ.ఈ పిచ్చయ్య పై చేసిన ఫిర్యాదును ప్రస్తావించి ,కేసు నమోదుకు డిమాండ్ చేశారు. అలాగే మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించి డీ.ఈ పై చర్యలు తీసుకోవడంతోపాటు అక్రమార్కులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.48 గంటల్లో న్యాయ విచారణ చేపట్టకపోతే జిల్లా కలెక్టర్ ను కలిసి అనంతరం రాష్ట్ర స్థాయి ఆందోళనకు సిద్ధం అవుతామని జర్నలిస్టులు హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్తుల ,సామాన్యుల మనుగడ కోసం రాజీ లేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దాడులు , బెదిరింపులతో తమను అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కొడవకంటి వెంకన్న ఎల్మ కంటి నరేష్ వంగూరి అంజయ్య పోర్ల మహేందర్ నీరటి జోసెఫ్ బట్టు అంజనేయులు గుండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## గౌతమి హై స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి)
స్వపరిపాలన దినోత్సవ వేడుకలను కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌతమి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఎంచుకున్న ఉపాధ్యాయ, రాజకీయ శాఖలను సమర్థవంతంగా ఒక్కరోజు పాలనలో కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ఎలాంటి కల్మిషం లేకుండా విద్యను బోధించడం అందరిని కనివిందు చేసింది.

ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ కుంభం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని,

విద్యార్థులకు అన్ని అంశాలలో పాఠశాల యాజమాన్యం వారికి అండగా ఉంటుందని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు.



## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**



నల్లగొండ పిబ్రవరి 29(ప్రజాజ్యోతి): శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సామాజిక సంఘసేవకర్త మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్, ఆల్ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర నాయక్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, అధ్యక్షులు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎంపీపీ జెడ్పిటిసి లక్ష్మయ్య వార్డు కౌన్సిలర్ ప్రదీప్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, బంజారా ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ సింగ్, గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సకృ నాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు ప్రేమా నాయక్, జనరల్ సెక్రెటరీ బిక్కు నాయక్, జిల్లా లీగల్ అడ్వైజర్ నాగార్జున నాయక్, కార్మిక సంఘం అధ్యక్షులు నగేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ మాతృ నాయక్, జిల్లా అధికారులు ఈ ఈ శ్రీనివాస్ నాయక్, సిపిఓ మాన్య నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ పీడీ, ఇన్చార్జి డిటిడబ్ల్యు రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.

## ఆస్తి పన్ను వడ్డీ చెల్లింపులో 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ యూసఫ్**



మిర్యాలగూడ,ఫిబ్రవరి 29,( ప్రజా జ్యోతి ): ఆస్తిపన్ను బకాయి వడ్డీపై ప్రభుత్వం ప్రకటించిన 90శాతం రాయితిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎం.డి. యూసుఫ్ కోరారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను చెల్లించేందుకు 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఈ నెల 27న జిఓ ఆర్టీ నెంబర్ 101ను మునిసిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. దానాకిశోర్ జారీ చేశారని ఆయన తెలిపారు. మిర్యాలగూడలో 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు సుమారు 16 కోట్ల రూపాయలు బకాయిలున్నాయని అందులో 8.20 కోట్ల రూపాయలు వడ్డీ అని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓ వల్ల మునిసిపాలిటీకి రూ82లక్షలు మాత్రమే వస్తాయని, మిగిత రూ.7.4కోట్ల రూపాయల మేర పన్నుదారులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూలు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆరుగురు బిల్ కలెక్టర్లు బిల్లింగ్ మిషన్లతో వసూలు చేస్తున్నారని, మరి కొన్ని బిల్లింగ్ మిషన్లు వస్తున్నాయని, వార్డు ఆఫీసర్లతో వసూలు కార్యక్రమం వేగవంతం చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ డి.కళ్యాణి, అకౌంటెంట్ ఎం.కళ్యాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ తదితరులు ఉన్నారు.



## నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శభాకాంక్షలు తెలిపిన కొండ మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కార్యాలయంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కే.శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు కొండమల్లేపల్లి మాజీ ఉప



సర్పంచ్ గంధం సురేష్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ సేవా నాయక్ తుకారాం కొర్ర నరేందర్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## ట్రాన్స్ ఫార్మర్ కుండీలు ధ్వంసం చేసి కాపర్ వైర్ చోరీ

రాజపేట, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి) : రాజాపేట మండలంలోని జాల గ్రామ పరిధిలోని రైతు గుంటి మధుసూదన్ రెడ్డి, మొగిలి వెంకటయ్య వ్యవసాయ బాగుల వద్ద ట్రాన్స్ఫార్మర్ కుండీలను పగలగొట్టి అందులోని కాపర్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి దొంగిలించినట్టు గురువారం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు.

## గర్భ గుడి మండపం పునర్నిర్మాణానికి శంకుస్థాపన

చౌటుప్పల్, ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి): శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా అన్నారు.గురువారం దేవలమ్మ నాగారం లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ధర్మ కర్త వరకాంతం సురేందర్ రెడ్డి - అమృత ల సహకారం తో నిర్మించనున్న గర్భగుడి మండపం పునర్నిర్మాణ పనులకు చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భగుడి మండపం ను పునర్నిర్మిస్తున్న వరకాంతం సురేందర్ రెడ్డి - అమృత దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బొమ్మ రాములు,దోనూరి వెంకట రామ్ రెడ్డి, బొమ్మ మహేష్, జక్క యది రెడ్డి,రసాల జంగయ్య, పెంబళ్ళ యాదయ్య, అర్చకులు భోగ మాధవులు, వాస్తు పరిశీలకుడు పులిగిల్ల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ఎమ్మెల్యే వేముల వీరేశం**

నార్కట్ పల్లి ఫిబ్రవరి 29( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం అక్కినపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన సత్తయ్య , షాపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపల్లి యాదయ్య కుమారుడి వివాహ మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అక్కినపల్లి మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, గాయం సుందర్ రెడ్డి, బింగి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో మొసలి ప్రత్యక్షం

**ఒక్కసారిగా పరుగులు తీసిన రైతులు**

త్రిపురారం, ఫిబ్రవరి 29(ప్రజాజ్యోతి):పంట పొలాల్లో ఓ భారీ మొసలిప్రత్ర్యక్షమైన సంఘటన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని త్రిపురారం



మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రోజులాగే ఇవాళ వ్యవసాయ పనుల్లోకి వెళ్లిన రైతులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. వరిపొలంలోకి దిగిన రైతులు భారీ మొసలిని చూసిఒక్కసారిగా గట్టిగా కేకలు వేస్తూ.. అక్కడి నుంచి పరుగు అందుకున్నారు. ఉన్నట్టుండి వ్యవసాయ పొలంలో మొసలి కనిపించడంతో రైతులు పొలం పనుల్లోకి వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఈ క్రమంలో మొసలిని చూసేందుకు గ్రామం నుంచే కాకుండా పక్క గ్రామాల నుంచి ప్రజలు తరలి వస్తున్నారు.

## రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షురాలుగా కేశగానీ రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా మిట్టగనుపుల సైదులు**

మునగాల ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని రేషన్ డీలర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో నూతన అధ్యక్షులుగా కేశవాణి రమాదేవి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మిట్టగలుపుల సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తాటికొండ సంజీవరెడ్డి కోశాధికారిగా పాశం రామేశ్వరి గౌరవ అధ్యక్షులు గా గొల్లపూడి శ్రీనివాస్ ను,కమిటీ సభ్యులుగా మల్లికార్జున్ ,రావు, లక్ష్మీ, శ్రీదేవి, శోభారాణి చంద్రకళ ,నాగమణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు కేశ గాని రమాదేవి ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్ల యొక్క సమస్యలు తీర్చడానికి దృఢ సంకల్పంతో పని చేస్తానని ఆమె అన్నారు అధ్యక్షురాలుగా ఎన్నికైన కేశ గాని రమాదేవి ఆంజనేయులును ఇతర డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు.



### గోగువారి గూడెంలో వైభవంగా

# దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన





మిర్యాలగూడ, ఫిబ్రవరి 29, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడమండలంలోని గోగువారిగూడెంలో గురువారం కనకదుర్గ, మహాలక్ష్మి, సరస్వతి, నవగ్రహ సహిత దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈనెల 27 నుండి ప్రతిష్టాపనాచార్య బ్రహ్మశ్రీ తాటిపాముల నరసింహమూర్తి, పుల్లభట్ల శివరామశర్మల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న జీవ ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా గురువారం మండప దేవత పూజలు, ప్రాతరౌపాషణ, హెూ మాధి కార్యక్రమాలు, గర్త,రత్న, ధాతు బీజన్యాసములతో పాటు యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులకు జలాధివాసం, ధాన్యాధికారం నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఉంచి నవధాన్యాలతో జీవద్వజ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) సతీమణి మాధవి, తనయుడు బత్తుల సాయి ఈశ్వర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, నాయకులు శంకర్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయ సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జీవద్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకొని గత మూడు రోజులుగా బంధుమిత్రుల , ఆ ఊరి ఆడపడుచుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ బద్ధంగా, వేద పండితుల వేద మంత్రోచ్ఛరణ మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో దంపతులు యజ్ఞ యాగాదులు నిర్వహించి, హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి

**సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి**



నడిగూడెం ,ఫిబ్రవరి 29 ,ప్రజా జ్యోతి: ప్రకృతి వ్యవసాయం తో నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. గురువారం మండల పరిధిలో ని కేశవపురం, కరివిరాల, కాగితారామచంద్రాపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించి3న కార్యక్రమం లో మాట్లాడారు. భూసారం పెరగాలంటే పశువుల పెంట, ఘన జీవమృతం, ద్రవ జీవామృతం, పచ్చిరోట్టారువులు ఉపయోగించాలన్నారు. అలాగే చీడ, పీడల నివారణకు ఆవు మూత్రం, పేడ, తుడికాయ, వావిలాకు, పుల్లటి మజ్జిగ తదితర కాషాయాలను ఉపయోగం చేసి సమర్ధవంతంగా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, మల్లారెడ్డి , రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నాంపల్లి,ఫిబ్రవరి,29(ప్రజా జ్యోతి):మండలంలోని తుమ్మలపల్లి గ్రామ నివాసి కాంగ్రెస్ కార్యకర్త సన్నాయిల సత్యనారి గురువారం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ .20,700 ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో వెంకటేష్, మహేష్,వెంకటయ్య, లక్ష్మయ్య, నాగరాజు, యాదయ్య, వెంకన్న,నరేష్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తే అధికారులకు గుర్తింపు ఉంటుంది

**ఎంపీపీ నూకల సరళ**

**ఎంపీడీవోలకు ఘన సన్మానం**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 29, ( ప్రజా జ్యోతి ): వృత్తి పట్ల అంకితభావం నిబద్ధతతో పని చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మిర్యాలగూడ ఎంపీడీవో గా నూతన బాధ్యతలు చేపట్టిన ఎం. శేషగిరి శర్మ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను మండలంలోని అన్ని గ్రామాలలో పకడ్బందీగా అమలు చేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. నిరంతరం అభివృద్ధిలో మిర్యాలగూడ మండలం ముందంజలో ఉండే విధంగా జ్యోతిలక్ష్మి పని చేశారన్నారు. పంచాయతీ రాజ్ ఎఈ చిల్లంచర్ల ఆదినారాయణ, సూపర్డెంట్ కరుణాకర్ రావు లు మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చొరవ తీసుకున్నారని తెలిపారు. ఎంఇఓ మాలోతు బాలాజీనాయక్ మాట్లాడుతూ మండలంలో పాఠశాలల అభివృద్ధికి జ్యోతిలక్ష్మి సహకారం అందించారన్నారు. ఎంపీడీఓ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అన్ని గ్రామాలలో అమలు చేస్తూ మండల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేసే విధంగా కృషి చేస్తానన్నారు. శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీకి జిల్లా రాష్ట్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుతో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందడంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి కృషి ఎంతో గానో ఉందని పలువురు అధికారులు, సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. అనంతరం శాలువాలు, పూలమాలలు, బోకేలు, మెమొంటోలను అందజేసి ఘనంగా ఎంపిడిఓలను సన్మానించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి. అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, మందా సైదులు, రాంప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన దళిత మహిళ కూలీలను వెంటనే ఆదుకోవాలి

**చనిపోయిన వారికి 30 లక్షలు, గాయపడిన వారికి మెరుగైన వైద్యం, రూ.10లక్షలు అందించాలి**

**మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ**



మునగాల ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో పత్రిక ప్రకటన ద్వారా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బుధవారం జరిగిన ఖమ్మం -సూర్యాపేట జాతీయ రహదారిపై మోతే మండల కేంద్రంలోబస్సు,ఆటో ఢీకొని కూలి పనులకు పోయే మునగాల మండలం విజయరాఘవపురం, రేపాల, గ్రామాలకు చెందిన ఐదుగురు కూలీలు మృతి చెందడంతో పాటు మరో 7 మందికి గాయాలవడం బాధాకరం. ఆయా కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఈ ప్రమాదంలో చనిపోయిన, గాయపడిన వారి కుటుంబాలన్నీ నిరుపేద దళిత కుటుంబాలురెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు. చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడిన వారికి పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందించి 10లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య, తదితరులు పాల్గొని ఆ కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతిని ప్రకటించారు.

# బస్సు ,ఆటో ఢీకొని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

**మునగాల మండల జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్**

మునగాల ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): మునగాల మండలం విజయ రాఘవాపురం గ్రామానికి చెందిన మహిళలు దినసరి కూలీ రీత్యా మోతే మండలం హుస్సేనబాద్ గ్రామానికి వెళుతుండగా మోతే మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కందుల నాగమ్మ (55) పోకల అనసూర్య(62) (రేపాల ) చెవుల నారాయణమ్మ (60) సూర్యపేట ఏరియా దావఖానలో రెవిడలా సౌభాగ్యమ్మ (62) హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో గురవయ్య(58) లు మృతి చెందగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అదేవిధంగా తీవ్ర గాయాలతో బయటపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు మునగాల మండల జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపినట్టుగా మరణించిన , గాయపడిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె అన్నారు.



# కోదాడ పట్టణం భవాని నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు

కోదాడ రూరల్ ఫిబ్రవరి 29 (ప్రజా జ్యోతి ): కోదాడ పట్టణం లోని భవాని నగర్ 19వ వార్డు లోని వరసిద్ధి వినాయకుని ఆలయం నిర్మాణం జరిగి నాలుగు వసంతాలు పూర్తిచేసుకోని ఐదవ వ సంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు సంకట హర చతుర్థి కావటంతో అంగరంగ వైభవంగా స్వామివారికి నీరాజమంత్ర పుష్పాలు అభిషేకాలు ఈ యొక్క కార్యక్రమం కమిటీ సభ్యుల చేతుల మీదుగా జరగటం వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమాన్ని గుడి చైర్మన్ తుమ్మలపల్లి భాస్కర్ అజంతా ట్రెజర్ నర్సిరెడ్డి కార్యదర్శి ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు చెరుకూరి ప్రభా కర్ రావు, క్షత్రియ కృష్ణయ్య, పైడిమరీ వెంకటనారాయణ, వా చేపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి,రమేష్ శ్రీనివాస్ రావు ఎంపీ పీ మల్లెల రాణి ,బ్రహ్మయ్య రమేష్ పబ్బా గీతం భ్రమరాంబ, సూర్యకళ ,విశ్వ జ్యోతి ,వనజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.







# డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయడం హర్షించదగ్గ విషయం

**సాల్వేరు ప్రవీణ్ కుమార్**



రామన్నపేట ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 83 రోజులలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 11062 పోస్టులను భర్తీ చేయడం హర్షించదగిన విషయమని యాదాద్రి బొనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరుహొ ప్రవీణ్ కుమార్ అన్నారు. సీఎం రేవంత్ పాలన ప్రజా పాలనకు, ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం ఎన్నికల ముందు 5089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ వేసిందని అన్నారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

నాంపల్లి,ఫిబ్రవరి,29(ప్రజాజ్యోతి):మండలంలోని నరసింహుల గూడెం గ్రామ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి స్థానికుల కోరిక మేరకు నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి వెంకన్న గౌడ్ రజినీ దంపతులు రూ.2లక్షల 50వేలు విరాళంగా స్థానికులకు అందజేశారు.దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అడగగానే స్థానికుల కోరిక మేరకు విరాళం అందజేసిన వైస్ ఎంపీపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, నాగరాజు, శివరాజ్ గౌడ్, వెంకటరెడ్డి, స్వామి, మహేష్, లక్ష్మయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్‌బి టాలెంట్ టెస్ట్ అభినందనీయం

**మిర్యాలగూడ డి.ఎస్.పి**

మిర్యాలగూడ,ఫిబ్రవరి 29, ( ప్రజా జ్యోతి ): విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగ పడతాయని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు అన్నారు. గురువారం స్థానిక లైబ్రరీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్- తరపున పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పరంగి రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ఫైనల్ రౌండ్ పరీక్ష ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ సంద ర్భంగా పనికిరాని మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్నటువంటి పదవ తరగతి విద్యార్థులు 1800 మంది పాల్గొని రాయడం జరిగింది.

వారిలో మెరిట్ 1%ఽ%2 వచ్చినటువంటి 30 స్కూళ్లకు సంబంధించినటు వంటి విద్యార్థులకు స్థానిక గ్రంథాలయంలో ఫైనల్ రౌండ్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ డిఎస్పీ పాల్గొని ప్రశ్న పత్రం రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఒత్తిడికి లోను కాకుండా చదువు పైన ఆత్మవిశ్వాసంతో కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, లైబ్రరీ పర్యవేక్షకులు. ఎల్ ఎన్ రెడ్డి, ఏఐఎస్బి జిల్లా నాయకులు. మారోజు వినయ్, ఉబ్బపల్లి మురళి, మహిళ విభాగం నాయకురాలు. టింగికర్ పద్మ, టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి జలీల్, బిసి సంఘం జిల్లా నాయకులు చేగొండి మురళి యాదవ్, రామాచారి, సురేష్, సంద్ర నాగరాజు, వి.మధుసూదన్ రెడ్డి, బచ్చలకూరి రామకృష్ణ, బండ చైతన్య, అనంతుల శ్రీను, ఆర్.చైతన్య, కే.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాల్టీలో నెగ్గిన అవిశ్వాసం

**అవిశ్వాసానికి అనుకూలంగా 10 మంది సభ్యుల మద్దతు**

**ఫలించిన కాంగ్రెస్ పార్టీ వ్యూహం**

**కాంగ్రెస్ పార్టీకి దక్కనున్న చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు**





హాలియా,ఫిబ్రవరి29(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది.దీంతో చైర్మన్ పార్వతమ్మ, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ లు పదవుల నుండి దిగిపోవాల్సి వచ్చింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందు,ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మునిసిపల్ చైర్మన్ పార్వతమ్మ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ పై పలువురు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కలెక్టర్ కు లేఖ ఇచ్చారు.దీంతో గురువారం అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశాన్ని ఆర్డీవో చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.12 మంది కౌన్సిలర్లు పాల్గొనవలసి ఉంది.అందులో చైర్మన్ పార్వతమ్మ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ గైర్హాజరయ్యారు.అవిశ్వాసం నెగ్గేందుకు 9 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం కాగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు వర్ర వెంకట్ రెడ్డి, నల్లబోతు వెంకటయ్య లు మద్దతు తెలపడంతో ఎక్స్ అఫీషియో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఓటును వినియోగం చేసుకోకుండా తటస్థంగా ఉండిపోయారు. చైర్మన్,వైస్ చైర్మన్ పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీఓ చెన్నయ్య ప్రకటించారు.గత నాలుగు సంవత్సరాలుగా చైర్మన్ గా ఉన్న వెంపటి పార్వతమ్మ,వైస్ చైర్మన్ గా నల్లగొండ సుధాకర్ లు పదవులు కోల్పోవలసి వచ్చింది.నూతన మున్సిపల్ చైర్మన్ కోసం త్వరలో జిల్లా ఉన్నత అధికారులు నోటిఫికేషన్ ఇస్తారని ఆర్డీవో చెన్నయ్య ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఎన్నిక కారున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకుంది.

**కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగిస్తుంది**

**- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

రానున్న స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగిస్తూ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని తెలిపారు.హాలియా మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం హాజరై అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో ఉన్న నందికొండ హాలియా మున్సిపాలిటీలలో అవిశ్వాసంలో విజయం సాధించి రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు.ఇదే ఉత్సాహం కొనసాగిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కొనసాగించి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సాగర్ నియోజకవర్గ ప్రజలు తమపై ప్రగాఢ విశ్వాసాన్ని తెలియపరచినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్ లు యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, చింతల దీప్తి, గౌని సుధారాణి, ఎల్లమ్మ,అన్నే పాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, వర్ర వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**చిమిర్యాలలో సిసి రోడ్డు ప్రారంభం..**

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...**

కోదాడ టౌన్ ఫిబ్రవరి29 (ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ మండలం చిమిర్యాల 4 వ వార్డు ఫరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన రూ.10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ ఆయాములో గ్రామీణ ప్రాంతాలు ఎక్కడ అభివృద్ధి చెందలేదని, కేవలం ప్రజలను మభ్యపెట్టి పాలన కొనసాగించారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపల్లెను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతామని ఆమె అన్నారు. అవినీతి లేని పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు శేషు కృష్ణకుమారి, ఎంపీడీవో రామచంద్ర రావు ,ఎంపీటీసీ కలకొండ సౌజన్య బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి,పిఎసిఎస్ చైర్మన్ రఘుపతి, కోదాడ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొత్త గురువయ్య, దామరచర్ల వీరప్రసాద్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, కొండాపూర్ణ అలసకాని రవి ,కొత్త బ్రహ్మయ్య , గద్దె నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన అవిశ్వాస తీర్మానం



నడిగూడెం, ఫిబ్రవరి 29, ప్రజా జ్యోతి: నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ పుట్టా రమేష్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు జిల్లా కోపరేటివ్ అధికారి ఎస్ పద్మ తెలిపారు. గురువారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డైరెక్టర్ల సమావేశంలో పదిమంది డైరెక్టర్లు హాజరు కాగా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా పదిమంది డైరెక్టర్లు చేతులెత్తి ఆమోదం తెలిపారు. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం నెగటంతో వైస్ చైర్మన్ గా ఉన్న గుండెపురి రాములను చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్నెంట్ కామినేని పద్మజా, అసిస్టెంట్, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిర, సీఈవో ఎలమందరావు డైరెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల జీవితం ఆనందంగా ఉండాలంటే మోడీ ని మూడోసారి గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్సీ రాంచంద్ర రావు**

గరిడేపల్లి ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): రైతులు జీవితంలో ఆనందం గా ఉండాలంటే ప్రధానమంత్రి మోడీ గెలిపించి ని ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్సీ రాంచంద్ర రావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల, గరిడేపల్లి మండల కేంద్రాల్లో జరిగిన విజయ సంకల్ప యాత్ర కు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక రైతుల జీవితాల్లో అనేక మార్పులు వచ్చాయని, ముఖ్యంగా యూరియా తో పాటు అనేక రకాల ఎరువులు సబ్సిడీ మీద కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్మారని, యూరియా కోసం రైతులు షాప్ ల ఎదుట క్యూ లో నిలబడి మరి తీసుకున్నారని గుర్తు చేశారు. రైతులు వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్ లాంటి వ్యవసాయ పరికరాలను కూడా సబ్సిడీ మీద అందిస్తుందని అన్నారు. అంతే కాకుండా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభిస్తుందని అన్నారు. రైతుబంధు సమయానికి రాకున్నా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 6000వేల రూపాయలను సకాలంలో అందిస్తున్నదని అన్నారు. కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకాన్ని మోడీ కి మంచి పేరు వస్తుందని భావించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆ పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ ఇంచార్జి బండారు ప్రసాద్, సహ ఇంచార్జీ మన్మథ రెడ్డి,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, హుజుర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జి చల్ల శ్రీలత రెడ్డి, సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ పోకల వెంకటేశ్వర్లు,గరిడేపల్లి మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పార్థనబోయిన విజయ్ కుమార్ యాదవ్, పోలిశెట్టి అంజయ్య,రామినేని కృష్ణయ్య, మేకల వెంకటేశ్వర్లు, సుందరి రమేష్ పులిచింతల నరేందర్ రెడ్డి, కీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మన్నెం రంజిత్ యాదవ్



పెద్దవూర ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి) మండలంలోని తెప్పలమడుగు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ధ్వజస్తంభ కార్యక్రమానికి హాజరయ్యి స్వామివారిని ధర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితోపాటు శివాలయ కమిటీ చైర్మన్ పల్లెబోయిన శంకర్, వైస్ చైర్మన్ పల్లెబోయిన రామలింగయ్య, తెప్పలమడుగు మాజీ సర్పంచ్లు పల్లెబోయిన శంకర్, కుంటిగొర్ల చెన్నయ్య, ఈరబోయిన వెంకటయ్య, దండిగ సైదులు యాదవ్,కె. రాజశేఖర్,కమిటి సభ్యులు టీ, పెద్ద మల్లయ్య,టీ,రాంబాబు, టీ,చిన మల్లయ్య, ఈరబోయిన నాగయ్య, పల్లెబోయిన నాగార్జున, పల్లెబోయిన ఆంజనేయులు, యాదాల బిక్షమయ్య, ఈట ప్రభాకర్,రాకేష్, పల్లెబోయిన రవిందర్, మహేష్, జానపాటి కోటేష్, శంకరయ్య, నాగయ్య, శంకర్, కోటేష్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానవ సేవే మాధవ సేవ

**సేవాతత్పరుడు నాగార్జునసాగర్ ముద్దుబిడ్డ మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి**

**నేనున్నానంటూ భరోసా కల్పించడం**

**అండగా వుంటా,అన్ని విధాలా ఆదుకుంటా**

**అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి**



పెద్దవూర ఫిబ్రవరి 29 (ప్రజాజ్యోతి) మండలకేంద్రంలోని లింగంపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు అయినటువంటి నాశబోయిన వెంకమ్మ,వయస్సు 68సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ వారు అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి,మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దానఫలితంతో, సమానమైనది. దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి,అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.